# మొహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు

**సమయజ్యోతి న్యూస్ కామారెడ్డి బ్యూరో**

కామారెడ్డి జిల్లా కేంద్రం గురువారం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలేసి స్వాగతించారు. బహుజన వాదం పేరుతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాటలు నమ్మి మోసపోయి, మేము ఆయనతో పాటు బిఆర్ఎస్ లో చేరి, వాస్తవం తెలుసుకొని, బడుగు బలహీన వర్గాల తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు.



# రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేయాలి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతి నిధి అమరచింత వనపర్తి జిల్లా.**



రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని తెలంగాణ చెరుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఎస్ గోపి. తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్,తెలంగాణ వ్యవసాయం జిల్లా ఉపాధ్యక్షులు యస్.అజయ్ లు డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద రైతులతో కలిసి వారు ఆందోళన నిర్వహించారు. వ్యవసాయ సీజన్ లో రైతులు పొలాల్లో ఉండాల్సిన వారు యూరియా కొరత వల్ల రోజుల తరబడి వ్యవసాయ పనులను వదిలిపెట్టి పిఎసిఎస్ ఫర్టిలైజర్ షాపుల రైతులు వేచి ఉన్నప్పటికీ యూరియా సరఫరా లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యావని అన్నారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా యూరియాను పంపిణీ చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల చిన్నచూపుతో కేటాయించిన యూరియా కంటే తక్కువగా సరఫరా చేయడంతో రాష్ట్రంలో రైతులుతీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలకు సైతం రైతులు లెక్కచేయక ఆయా పిఎసిఎస్ లు ఫర్టిలైజర్ల షాప్ లదగ్గర పగలనక రాత్రనక యూరియా కోసం లైన్లో నిలబడి చేతగాని దీనవస్థలో తప్పని పరిస్థితుల్లో రైతులు చెప్పులు లైన్ లో పెట్టి క్యూలైన్ లో నిలబడే దుస్థితికి బిజెపి ప్రభుత్వం రైతులను దిగదార్చిందని వారు విమర్శించారు. కేంద్రంపై రాష్ట్రం రాష్ట్ర%శీ% పై కేంద్ర ప్రభుత్వాలు ఒకరికొకరు విమర్శించుకోవడానికి కాలయాపన సరిపోతుందని కానీ యూరియా సరఫరాలో వారికి చిత్త శుద్ధి లేదని అన్నారు. వెంటనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన యూరియాను వెంటనే రవాణా ద్వారా పంపి రైతుల అవస్థలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు స్పందించి వచ్చినటువంటి సీఐ శివకుమార్ తో సంఘం నాయకులు మాట్లాడి అక్కడ ఉన్న ప్రతి రైతులకు యూరియా కు చిట్టి ల రూపంలో అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈరోజు లైన్ లో ఉన్న రైతులందరికీ చిట్టీలు పంపిణీ చేయడం జరిగిందని వారికి రేపు యూరియా పంపిణి సరఫరా చేయబడుతుందని పి. ఏ. సి. ఎస్ అధికారులు వివరించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన, వేములవాడ టెంపుల్ గెస్ట్ హౌస్ సమావేశం మందిరంలో గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమర్జన ఏర్పాట్లపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బీ గితే లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ఏడాది పోలీస్ శాఖ ద్వారా సుమారు 300, రిజిస్ట్రేషన్ చేసుకుని, 100 రేజిస్ట్రేషన్ లేకుండా మొత్తం 400 విగ్రహాలు నిమర్జనం చేసినట్లు, ఈసారి విగ్రహాలు మరిన్ని పెరగ వచ్చునని తెలిపారు. నిమజ్జన సమయంలో ఇబ్బందులు రాకుండా అవసరమైన పెద్ద క్రేన్లు ముందుగానే ఏర్పాటు చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు. ఆలయ గుడి చెరువులో గణేష్ నిమజ్జనం భక్తి భావంతో బ్రహ్మాండంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. నిమజ్జనానికి రూట్ మ్యాప్ ఫైనల్ చేసి, డీజే, క్రాకర్స్ కు అనుమతి ఇవ్వవద్దని, లైటింగ్ త్రాగునీటి సరఫరా, బ్యారికేడ్లు, సిసి కెమెరాల ఏర్పాటు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో రాధాబాయి జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా ఫైర్ సర్వీసెస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి, సెస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నేడుఈజీఎస్ ‘ పనుల జాతర’ ప్రారంభం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు శుక్రవారం ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఈజీఎస్ ఏపివో ఇందిరా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.' ఈజీఎస్ పనుల జాతర' పేరుతో మండలంలోని ప్రతి గ్రామంలో ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టునున్నట్లు ఆమె పేర్కొన్నారు.మండలంలోని 10 గ్రామలలో ఒక్కొక్క పనికి ప్రారంభోత్సవం చేయనున్నారు. బాల్కొండ మండల కేంద్రంలో నానం నరేష్ లబ్ధిదారుడి కోళ్ల ఫారం ప్రారంభిస్తున్నట్లు ఏపీవో తెలిపారు.



# హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చేరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన మయూరి హాస్పిటల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఉమ్మడి మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాఘవేందర్ రెడ్డి ప్రవీణ్ యాదవ్ జి మల్లేష్ నందారెడ్డి కనకరాజు తదితరులు పాల్గొన్నారు



# గురుపూజోత్సవ ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల వేడుకలు పటాన్చెరు వేదికగా నిర్వహించేందుకు నిర్ణయించి నట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పటాన్చెరువు కేంద్రంగా నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యా యులను గౌరవిస్తూ గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ పాఠశాలల సెప్టెంబర్ 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా గురు పూజోత్సవ వేడుకలు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుని ఎంపిక చేసి సన్మానించబోతున్నట్లు తెలిపారు సమాజ గతిని నిర్ణయించడంలో గురువుల పాత్ర మరువలేనిదని నవ సమాజ రూపకల్పనలో గురువులు మరింత కీలక పాత్ర పోషించాలని అన్నారు సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ కబడ్డీ పోటీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో పాటు ప్రతి మండలానికి క్రీడల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరును ఎంపిక చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి కి విన్నవించినట్లు ప్రభుత్వంతో చర్చించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్ నాగేశ్వర్నాయక్ కుమారస్వామి ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# గణేష్ ఉత్సవాలు, నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు: మొహమ్మద్ షబ్బీర్ అలీ

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ పట్టణంలో గురువారం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ, విద్యుత్, మున్సిపల్, పోలీస్ అధికారులతో కలిసి, వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించి, సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే విద్యుత్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని, వినాయక ఉత్సవ ఊరేగింపులో అప్రమత్తంగా ఉండి, విద్యుత్ తీగలను ఉత్సవ విగ్రహాలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. కేబుల్ వైర్లను తొలగించి, రోడ్డుపై గుంతలను పూడ్చి, గణేష్ శోభా యాత్రలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

